# రక్తబంధం

దేవినేని ఉష

అవమానంతో కుచించుకుపోతూ ఆ గడప దాటారు పార్వతీపరమేశ్వరుల్లాంటి వంశీ, చంద్రిక

పెళ్ళి పందిరిలో ఒక్కసారిగా కలకలం అంతరించి పోయి నిశ్శబ్దత అలముకుంది

అక్కడ నిలబడిన ఆడా, మగ కళ్ళు విప్పార్చి ఆ దంపతులను చూడసాగారు

చంద్రిక ఉబికి వస్తున్న దుఃఖానికి పమిట చెంగు అడ్డు పెట్టుకుని వడివడిగా ముందుకు నడిచింది.

వంశీ కన్నులు ఎర్రబారి భయంకరంగా ఉన్నాయి. వాళ్ళ పిల్లలు సుజిత, నందిని పిల్లుల్లా తల్లి, తండ్రిని అనుసరించారు

కొద్ది క్షణాలలో ఆ భార్యాభర్తలు, పిల్లలు మలుపు తిరిగి అదృశ్యం అయ్యారు

పందిట్లో తిరిగి కలకలం చెలరేగింది.

వంశీ, చంద్రిక గురించి రకరకాలుగా వాఖ్యానాలు చేస్తున్నారు

లోపల హాల్లో ఆడంగుల మధ్య కూర్చున్న గిరిజ మూతి తిప్పుతూ వంశీ, చంద్రికల గురించి చెప్తూ ఇష్టం వచ్చినట్లుగా తిడుతోంది.

పెళ్ళికూతురు మాలిని, ఆమె ఫ్రెండ్స్ గిరిజ మాటలు వింటున్నారు

పడక గదిలో రామానుజం తల మీద చెయ్యి పెట్టుకుని మంచం మీద పడుకున్నాడు

అతని మనసు అశాంతిగా అయిపోయింది

ఒక్కగానొక్క కూతురి పెళ్ళి వైభవంగా చేయాలని తలపెట్టాడు

కానీ ఇదేమిటి? ఈ పెళ్ళి పేరుతో రక్త బంధాన్ని దూరం చేసుకోవాల్సి వచ్చింది

లక్ష్మణుడు లాంటి తమ్ముడు పగ అయిపోయాడు. తనూ తన భార్యా కలసి తమ్ముడినీ, అతని భార్యా పిల్లలను నిర్దాక్షిణ్యంగా తరిమి కొట్టారు తన కూతురికి కాబోయే అత్తింటి వారు తమ్ముడికి ఆప్తులు పెళ్ళికై తరలి రావాల్సిన వియ్యాలవారిని తమ్ముడు ఆపు చేస్తాడేమో!

ఎలా?

రామానుజం గుండె బరువెక్కిపోయింది అతని కళ్ళ ముందు గంట క్రితం జరిగిన రగడ మెదిలింది.

* * * *

రామానుజం,వంశీ అన్నదమ్ములు

రామానుజం. కష్టపడి చదువుకుని ఇంజనీర్ అయ్యాడు కాంట్రాక్టర్లతో లాలూచీ అయి రెండు చేతులా డబ్బు సంపాదించాడు. అతని భార్య గిరిజ కూడా చాలా సొమ్ము పుట్టింటి నుండి తెచ్చింది

ఆమెకు తమ ఆస్తి, అంతస్థూ చూసుకుంటే విపరీతమైన గర్వం "తమ కంటే తక్కువ వాళ్ళను చాలా చులకనగా చూస్తుంది తమ స్థాయి మించిన వాళ్ళను మాత్రం ఎంతో గౌరవంగా చూస్తుంది.

వంశీ బి. ఏ. వరకే చదువుకున్నాడు గవర్నమెంట్ ఆఫీస్‌లో యు డి. సి. గా ఈమధ్యనే ప్రమోట్ అయ్యాడు. అతనికి ఇద్దరు ఆడపిల్లలు భార్య చంద్రిక మధ్యతరగతి నుండి వచ్చింది

ఆమె తమ పుట్టింటి నుండి ఘనమైన కట్నాలు తేలేదు కానీ వినయ విధేయతలు, మంచితనం కోకొల్లలుగా తెచ్చింది

వంశీ మంచి సిద్ధాంతాలు కలిగిన వ్యక్తి అతను అన్న గారిలా డబ్బు సంపాదించకపోయినా నూటికి నూరు పాళ్ళు మంచి మనిషిగా పేరు సంపాదించాడు

వదినగారి స్వబావం అతనికి బాగా తెలుసు అయినా అన్నయ్య అంటే అతనికి ఎంతో గౌరవం అన్నదమ్ములు ఇద్దరూ సాధ్యమైనంత వరకూ తమ మద్య వివాదాలు రాకుండా చూసుకునే వారు.

ఇద్దరూ పక్క పక్క వూళ్ళలో ఉంటున్నారు.

చంద్రిక తోటికోడలు గిరిజతో కలవాలని ఎంత ప్రయత్నించినా గిరిజ పడనిచ్చేదికాదు. హేళనా పూర్వకమైన మాటలతో చంద్రికను, ఆమె కూతుళ్ళను అంతదూరంలో వుంచేది

అయినవాళ్ళకు ఆకుల్లోనూ, కానివాళ్ళకు కంచాల్లోనూ పెట్టడం గిరిజకు బాగా అలవాటు

ఆమె నోటి దురుసుతనానికి, పనివాళ్ళవల్ల ఆమెకు చాలా చెడ్డపేరు వచ్చింది

వాళ్ళ అమ్మాయి మాలిని పెళ్ళికి ఎదిగింది. సంబంధాలు చూడటం ప్రారంభించారు.

అప్పటికే గిరిజకు గయ్యాళి అన్న పేరు సుస్థిరం అవటంతో మాలినికి సంబంధాలు కలిసిరాలేదు. తమ స్థాయికి తగని సంబంధాలు రామానుజానికీ, గిరిజకు నచ్చటంలేదు

ఈమధ్య వంశీ అన్నగారింటికి వచ్చాడు.

రామానుజం తమ్ముడితో అంతా చెప్పాడు

భార్య నోటి దురుసు వల్ల ఆస్తి వుండీ కూతురి పెళ్ళి చేయలేకపోతున్నందుకు బాధను వ్యక్తం చేసాడు

అన్నగారి మెతకతనం వల్లనే వదిన ఆ ఇంటిని ఏకచక్రాధిపత్యంగా ఏలేస్తోంది అని వంశీకి తెలుసు.

మాలిని స్వతహాగా మంచిపిల్ల పెళ్ళివయసు వచ్చిన అమ్మాయి మనసులో ఎన్నో వూహలు, ఆశలు వుంటాయి

గయ్యాళి తల్లి వల్ల ఆమె భవిష్యత్ దెబ్బతీసే ప్రమాదం వుంది తల్లి తండ్రుల ప్రవర్తనపై పిల్లల జీవితాలు ఆధారపడివుంటాయి

అన్నీ గ్రహించగలిగిన వంశీ మనసు అన్నయ్య పట్ల, మాలినిపట్ల జాలితో నిండిపోయింది.

* * *

వంశీ ఆఫీస్ మేనేజర్ కాంతారావుగారు మంచి మర్యాదస్థుడు ఆయనకు వున్న యిద్దరు కొడుకుల్లో పెద్దకొడుకు రమేష్ సి. ఏ చేస్తున్నాడు అతనికి మంచిఫ్యూచర్ వుంది మంచి పర్సనాలిటితో వుంటాడు

వంశీ అంతక్రితమే రమేష్‌ను చూసివున్నాడు. తన

అన్నగారితో తులతూగగల సంబంధం యిదేనని అతనికి అనిపించింది.

కాంతారావును కలుసుకుని మాలిని సంగతి చెప్పాడు. అతను కూడా కొడుకు వివాహం చేయాలనే ఆలోచనలో వున్నాడు

వంశీ అన్నా, అతని కుటుంబం అన్నా కాంతారావుకు చాలా మంచి అభిప్రాయంవుంది. వంశీ అన్న కూతురు కనుక ఆయన రామానుజం కుటుంబం గురించి ఎక్కువగా ఆలోచించలేదు.

అదీకాక చెరొక వూరు కావటంతో కేవలం వంశీమీద వున్న మంచి అభిప్రాయంతో కాంతారావు రామానుజంతో వియ్యం అందుకోవటానికి అంగీకరించాడు. వంశీ మాలినిని తీసుకువచ్చి తమ ఇంట్లోనే ఏ ఆర్భాటం లేకుండా సింపుల్‌గా పెళ్ళిచూపులు ఏర్పాటుచేసాడు.

రమేష్‌కు మాలిని నచ్చింది.

లగ్నాలు పెట్టుకున్నారు పెళ్ళి రామానుజం ఇంట్లోనే. లగ్న పత్రిక తయారయ్యాక రామానుజం తమ వూరు ప్రయాణం అయ్యాడు.

గిరిజకు ఈ సంబంధం బాగా నచ్చింది. కానీ తన మరిది వంశీ వల్ల ఈ సంబంధం సెటిల్ అయిందనే వూహే ఆమెకు చెప్పలేనంత బాధగావుంది.

వంశీ వల్లే ఈ సంబంధం సెటిల్ అయిందనే కృతజ్ఞతతో భర్త, కూతురు వంశీ అన్నా అతని భార్య కూతుళ్ళు అన్నా ప్రత్యేక శ్రద్ధతో చూస్తుండటం గిరిజకు చిరాకుగా వుంది. ఇంత ఆస్తివున్నా కేవలం వంశీ మంచితనంవల్ల సంబంధం సెటిల్ కావటంతో ఆమెకు తల కొట్టేసినట్టుగా వుంది. బంధు, మిత్రులు ప్రతివాళ్ళు మాలిని పెళ్ళిమాట విని "వంశీ సెటిల్ చేసాడటగా!" అని అడుగుతున్నారు. గిరిజకు పుండుమీద కారంపోసినట్టుగావుంది.

పెళ్ళిపనులు ఎంత అట్టహాసంగా చేస్తున్నా గిరిజ మనసు ఏదో తెలీని ద్వేషంతో రగులుతోంది

రామానుజం తను స్వయంగా తమ్ముడి వూరువెళ్ళి వారం రోజుల ముందుగా తమ్ముడినీ, మరదల్నీ, వాళ్ళ కూతుళ్ళనూ వెంటపెట్టుకు వచ్చాడు.!

వంశీ చంద్రికకు ముందుగానే చెప్పాడు.

వదినగారు తెలిసీ తెలియని అహంకారంతో తిరస్కారంగా ప్రవర్తించినా చంద్రిక మనసులో ఏ భేదాలూ పెట్టుకోకుండా పెళ్ళి జరిగేవరకు ఓర్పుతో వుండమని కోరాడు. మాలిని పెళ్ళి అయితే అన్నయ్యకు యిక జీవితం అంతా నిశ్చింతగా వుంటుందని చెప్పాడు

బావగారిపట్ల భర్తకు వున్న దయగురించి తెలిసిన చంద్రిక అలాగేనంటూ తలవూపింది.

వారం ముందుగానే ఇంట్లో దిగిన మరిది కుటుంబాన్ని చూసి గిరిజ మొహం ముటముట లాడించింది తోటికోడలి సంగతి తెలిసిన చంద్రిక పెద్దగా బాధపడలేదు. గిరిజ మాత్రం చంద్రిక అన్నా, ఆమె కూతుళ్ళు అన్నా ఏమాత్రం విలువలేకుండా



వాళ్ళను పనివాళ్ళతో సమానంగా చూసేది.

మగవాళ్ళు పెళ్ళిపనులమీద తిరుగుతుంటే పనులన్నీ చంద్రికకు అప్పగించి గిరిజ పెత్తనాలకు వెళ్ళేది. చంద్రిక కడుపులో ఎంత బాధగావున్నా భర్తకోసం అంతా దిగమింగి పనులుచేస్తోంది. చివరికి భోజనం దగ్గర కూర్చునేసరికి ఆమెకు తినటానికి ఏవీ మిగలనిచ్చేధికాదు గిరిజ.

చంద్రిక తన పిల్లలకు ఒక స్వీట్ పెట్టాలన్నా గిరిజ తీక్షణమైన చూపులకు జంకి పిల్లలకు అన్నం మాత్రమే పెట్టేది.

చంద్రికి ఒకసారి భర్త వంటరిగా దొరికినప్పుడు తను ఇక్కడ వుండలేనని పిల్లల్ని తీసుకుని వెళ్ళిపోయి పెళ్ళిరోజున వస్తానని కోరింది

చంద్రిక బాధ వంశీ అర్థం చేసుకోలేకకాదు. కానీ నాలుగురోజుల భాగ్యానికి చంద్రిక ఇక్కడ నుండి వెళ్ళిపోతే వదిన సంగతి ఎలావున్నా అన్నయ్య బాధపడతాడని అతని వుద్దేశ్యం.

భార్యకు నచ్చజెప్పి పెళ్ళి జరిగేవరకూ ఎలాగో ఒకలా వుండిపొమ్మని ఒప్పించాడు.

చంద్రిక భర్తమాట కాదనలేకపోయింది.

తోటికోడలు తూష్ణీకారాలన్నీ మౌనంగా సహిస్తూ పెళ్ళి పనులలో గిరిజకు ఎన్నో సాయాలు చేయసాగింది

పెళ్ళిరోజు రానేవచ్చింది.

ఆరోజు ఉదయం రామానుజం, గిరిజ దీపారాధన చేస్తుకున్నారు. మాలినిని పెళ్ళికూతురిని చేసారు విందుకు బంధు, మిత్రులు అంతా వచ్చారు.

వంశీ, చంద్రిక విందులో ఎటువంటి లోపం లేకండా నిర్వహించారు

వంశీ కూతుళ్ళు నందిని, సుజిత పదమూడు, పధ్నాలుగేళ్ళ పిల్లలు. వాళ్ళకు పెద్దమ్మ ప్రవర్తన నచ్చుటంలేదు. తమ తల్లి, తండ్రీ అభిమానం చంపుకుని ఇక్కడ కేవలం పనివాళ్ళలా పనిచేయటం వాళ్ళకు నచ్చుటంలేదు ఆ ఇద్దరూ ఒక గదిలో ఏకాంతంగా కూర్చుని పెద్దమ్మ గురించి చర్చించుకుంటున్నారు.

పెళ్ళి అవగానే తల్లి, తండ్రీ వచ్చినా రాకపోయినా – తా మిద్దరూ ఇంటికి వెళ్ళిపోవాలని నిర్ణయించుకున్నారు. ఏదో పనిమీద ఆ గదిలోకి రాబోయిన గిరిజ మరిది కూతుళ్ళ మాటలు విని వాళ్ళు తనగురించే చెప్పుకుంటున్నారని అర్థంచేసుకుని చాటుగా నిలబడి వాళ్ళమాటలు అన్నీ వింది.

తనమీద ఆ అమ్మాయిలకు ఏర్పడిన అభిప్రాయాలు వింటున్నకొద్దీ ఆమె మొహం జేవురించసాగింది.

అసలు నాన్నగారు పట్టించుకోకపోతే మాలిని అక్క పెళ్ళి అయ్యేదికాదు అనుకున్నారు.

గిరిజ ఇక ఆవేశం పట్టలేకపోయింది.

ఇంటినిండా బంధువులు వున్నారని కూడా విస్మరించి పెద్దపెద్ద కేకలు పెడుతూ వంశీనీ, చంద్రికను పిలిచింది.

పెద్దమ్మ అరుపులకు సుజిత, నందిని అదిరి పడ్డారు

ఇంట్లో అందరూ పరుగులుపెట్టుకుంటూ వచ్చారు.

వంశీని, చంద్రికను చూస్తూనే గిరిజ రాక్షసిలా విరుచుకుపడుతూ పిల్లల మాటలు చెప్పింది

చంద్రిక పిల్లలను సమర్థిస్తూ తోటికోడలికి నచ్చజెప్పాలని చూసింది.

గిరిజ నోటికివచ్చినట్టల్లా పిల్లల్ని అలా పెంచిన వంశీని, చంద్రికనూ తిడుతోంది.

మరో పదినిమిషాల్లో ఆ ఇల్లు రణరంగంలా అయింది. రామానుజం వచ్చి భార్యను శాంత పరచాలని చూసాడు సాధ్యంకాలేదు.


వాళ్ళు తన ఇంట్లో నుండి తక్షణం వెళ్ళిపోవాల్సిందేనని పట్టుపట్టింది గిరిజ.

అప్పటికి చంద్రిక, వంశీ భోజనం అయినా చేయలేదు. టైమ్ మిట్టమధ్యాహ్నం ఒకటిన్నర అవుతోంది

వంశీకి ఇంత అవమానం ఎప్పుడూ ఎదురు కాలేదు.

చివరకు అతను భార్యా పిల్లలను తీసుకుని ఆ


నూతన యవ్వనం పొందండి ! సంతాన వంతులు కండి. చర్మ వ్యాధులనుండి విముక్తులు కండి. హస్త ప్రయోగమువలన కలుగు నరముల బలహీనత, శీఘ్ర స్ఖలనము, అంగము చిన్నదగుట, అవసర కాలమందు అసంతృప్తి, సంతానము లేక పోవుట, సమస్త చర్మవ్యాధులకు ఆయుర్వేద చికిత్స కోర్సు ద్వారా చికిత్స కలదు.
"క్యాంపులు": ప్రతి ఆదివారం 'భీమవరం' షణ్ముఖ లాడ్జిలో ఉదయం 8 గం. నుండి సాయంత్రం 6–30 గం. వరకు, ప్రతి నెల 1 మరియు 16 తేదిలలో 'రాజమండ్రి' హోటల్ అశోకా కోటగుమ్మం దగ్గర మధ్యాహ్నం 12 గం. నుండి రాత్రి 9 గం. వరకు.
డా॥ డి. మార్కండేయులు
ఆయుర్వేద భిషక్, సెక్స్ & స్కిన్ స్పెషలిస్ట్,
పార్కురోడ్, గుడివాడ - 521301
ఫోన్స్ : 522 & 540



మీ జీవిత భాగస్వామిపట్ల మీరు తీసుకునే శ్రద్ధకు మీకు తోడుగా ఇరోస్ ఫోర్ట్ నిలుస్తుంది. యునాని ఫార్ములేషన్ వలన ఏ విధమైన హానికలుగదు. మీ వైవాహిక జీవితంలో అనంతమైన హాయిని సుఖ సంతోషాలను కల్గచేస్తుంది.
మీలోని ఉత్తేజం పెంపొందటానికి ఇరోస్ ఫోర్ట్ నే వాడండి.
సుఖవంతమైన వైవాహికజీవితానికి
ఇరోస్ ఫోర్ట్
అన్ని ప్రముఖ మందుల షాపులలో లభిస్తుంది. సంప్రదించండి :–
ప్రకాష్ ఏజన్సీస్,
15–1-438, ఫీల్‌ఖానా,
హైదరాబాద్ - 500 012
Phone : ఫోను నం. 47025-
స్టాకిస్టులు : హైదరాబాద్ : విష్ణుఏజన్సీస్, క్లాక్‌టవర్ ఎదుట, సుల్తాన్ బజార్, ఫోన్ : 45925. విజయవాడ: మనెపల్లి సూర్యమాణిక్యం & కో పార్కు రోడ, ఫోన్: 73161, కర్నూల్: శ్రీ చెన్నకేశవ మెడికల్ ఏజన్సీస్, 67-86-బి, పాతపోస్టాఫీసు బిల్డింగ్ ఫోన్: 21341&లక్ష్మి మెడికల్ & సర్జికల్ ఏజన్సీస్, మింఠిక్ బజార్, ఫోన్ 21588.

ఇల్లు వదలి వెళ్ళిపోయాడు

భార్య రాక్షసత్వాన్ని ఎదుర్కోలేని రామానుజం మౌనంగా వుండిపోయాడు.

* * *

రామానుజం కళ్ళలో నీళ్ళు తిరిగాయి. ఇటు తమ్ముడి మనసు నొచ్చుకుంది. అటు కూతురిపెళ్ళి ఆగిపోతుందేమో! తమ్ముడు తమ గురించి ఒక్కమాట వియ్యాలవారిని కలసి నోరు జారితే తమ కూతురి పెళ్ళి ఆగిపోతుంది

సాయంత్రం ఆరు గంటలవరకూ రామానుజం వియ్యాలవారు రారేమో అనుకుంటూ అశాంతిగా గడిపాడు.

ఆరు గంటలకు కారు, బస్‌లో వియ్యాలవారు దిగారు.

రామానుజం గుండె కుదుటపడింది.

పెళ్ళికొడుకు తండ్రి కాంతారావు, మరికొందరు వచ్చి రామానుజంతో మాట్లాడారు.'

చంద్రిక తండ్రి చచ్చిపోయినందుకు వాళ్ళు రామానుజాన్ని పరామర్శిస్తున్నారు.

రామానుజం తెల్లబోయాడు. చంద్రిక తండ్రి చచ్చిపోయాడా! ఎప్పుడు? తమకు తెలియదే!

ఆ భావాలు ఏమీ పైకి కనిపించనివ్వకుండా వాళ్ళ నుండి అసలు విషయం రాబట్టాడు.

నాలుగు గంటలు దాటాక వంశీ తమ వూళ్ళో కాంతారావు ఇంటికి వెళ్ళి తన మామగారు పోయారని తాము అర్జెంట్‌గా మామగారి వూరు వెళ్ళాలి కాబట్టి అన్నగారి ఇంటి పెళ్ళికి కాంతారావును వాళ్ళను వెళ్ళమని, పెళ్ళిని నిర్విఘ్నంగా జరిపించుకు రమ్మనికోరాడు.

అసలు వంశీ లేనిదే ఈ పెళ్ళి జరగటం మాకు ఇష్టంలేదు. అతనే స్వయంగా వచ్చి కోరాడు కనుక యిలా వచ్చాం అన్నట్టుగా మాట్లాడాడు కాంతారావు.

రామానుజానికి విషయం అర్థం అయ్యింది. పెళ్ళికి తమ్ముడు రాకపోతే వియ్యాలవారు అపార్థం చేసుకుంటారేమో అన్న సందేహంతో తమ్ముడు వెళ్ళి మామగారు చచ్చిపోయారని అబద్ధం చెప్పి, వియ్యాలవారికి ఏ అనుమానం రాకుండా ప్రయాణం చేయించాడు. అతను తమ గురించి ఒక మాట చెడుగా చెప్తే ఈ పెళ్ళి ఆగిపోయేది.

తమ్ముడి మంచితనానికి రామానుజం కళ్ళు చెమర్చాయి

మాలిని, రమేష్‌ల పెళ్ళి ఏ ఆటంకం లేకుండా చక్కగా జరిగిపోయింది.

* * *

కూతురి పెళ్ళి అయిన మర్నాడు రామానుజం తమ్ముడికి కృతజ్ఞతలు చెప్తూ లెటర్ రాసాడు.

మరో వారం కల్లా వంశీ నుండి జవాబు వచ్చింది.

రామానుజం చదివాడు.

## ఇ'వేమన' పద్యాలు

## సిగ్గూ-లజ్జ




అరయ లజ్జ మాఠ యందరి యందుండు
లజ్జలేని వాడు రంకు బంటు
లజ్జగల్గు వాని లాభంబు లేమయా
విశ్వదాభిరామ వినురవేమ.

"అన్నయ్యకు వంశీ వ్రాయునది:

నీ లెటర్ చదివినాను నీ భార్య మూర్ఖత్వానికి నేను నా అన్న కూతురు పెళ్ళి ఎలా చెడగొడతాను? నీదీ నాదీ ఒకే రక్తం. మన భార్యలు బైటనుండి వచ్చారు కనుక మనల్ని అర్థంచేసుకోలేకపోవచ్చును కానీ మనం రక్తసంబంధీకులం. నీ కూతురు నాకూ కూతురే నేను పెళ్ళికి వుండకపోతే వియ్యాలవారికి ఎటువంటి అపోహలు రాకుండా ఉండటంకోసం నేను వారికి అలా అబద్ధం చెప్పాను. అలా చెప్పమని చంద్రికే నాకు సలహా యిచ్చింది. ఎలా అయితేనేం నా అన్న కూతురి పెళ్ళి అయింది. నా అన్నయ్యకు గుండెభారం తగ్గింది. అదే నాకు సంతోషం.

నీ భార్యా, నా భార్యా ఎలా ప్రవర్తించినా మనం ఒక రక్తం పంచుకుని పుట్టినవాళ్ళం నేను ఆ సంగతి మర్చిపోను

మాలినికి ఆశీస్సులు

ఇట్లు

నీ తమ్ముడు

వంశీ

రామానుజం కళ్ళల్లో నీళ్ళు నిలిచాయి.

నిజమే. రక్తబంధం కాబట్టే తమ్ముడు తన కూతురి పెళ్ళి చెడగొట్టలేదు అదే మరొకరు అయితే.....?

రామానుజం కళ్ళు తుడుచుకున్నాడు. ☐